ఓటింగ్ సరళి పరిశీలించిన సిపిఐ అభ్యర్థి గాలి చంద్ర

ఇండియా కూటమి అభ్యర్థులు గెలుపు ఖాయం

విశాలాంధ్ర - కమలాపురం : దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్వత్రిక ఎన్నికలు నాలుగోవ దశలో రాష్ట్రంలో పార్లమెంటు మరియు అసెంబ్లీ జరుగుతున్నాయి ఇండియా కూటమి బలపరిచిన కమలాపురం అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి గాలి చంద్ర ఎన్నికల ధరలని నియోజకవర్గం అంత పర్యటన చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకున్నారని ఇండియా కూటమి అభ్యర్థులు గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కమలాపురం అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యాపారులు దోపిడీ దౌర్జన్యాలకు పాల్పడేవారని అందుకోసం సిపిఐ కమలాపురం ప్రజలు పట్టణంలో కడుతున్నారన్నారు కమలాపురం నియోజకవర్గంలో ఎర్రజెండా ఎగరవేస్తా మని ప్రజా -2లో

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 14, మే 2024 | 8 పేజీలు

సీఎంగా మరోసారి..

ప్రమాణ స్వీకారం చేస్తా

పులివెందులలో సీఎం జగన్

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా తాను మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నానని జగన్ స్పష్టీకరించారు. పులివెందుల పట్టణ పరిధిలోని భాకరాపురం పోలింగ్ కేంద్రంలో -2లో

న్యాయమే గెలుస్తుంది

వైఎస్ షర్మిలా రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: న్యాయానికి, నేరానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో న్యాయం గెలుస్తుందని ఆ నమ్మకం తనకు ఉందని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్, అలాగే కడప పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డి స్పష్టం -2లో

చిన్నగురువలూరులో టీడీపీ ఏజెంట్ తలపలగొట్టిన వై.సి.పి వర్గీయులు

దలవాయిపల్లెలో ఇ.వి.ఎంలను ధ్వంసం చేసిన జనసేన కార్యకర్తలు

పులివెందులలో ఓటుహక్కు సద్వినియోగం చేసుకున్న ముఖ్యమంత్రి

చెదురు ముదురు ఘటనలు మినహా...

పోలింగ్ ప్రశాంతం

పుల్లంపేట

దువ్వూరు

ఖాజీపేట

విశాలాంధ్ర బ్యూరో కడప/అన్నమయ్య : కడప,అన్నమయ్య జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల లో పోలింగ్ చెదురు, ముదురు సంఘట నలు మినహా ప్రశాంతంగా ము గిసింది. అక్కడక్కడ ఇవియం మోరా యించినప్పటికీ ఎన్నికల అధికారులు వెంటనే పునరుద్ధరిం చారు. ఎండలు తీవ్రతరం కావడంతో ఉదయం 6.30 గంటల నుంచే మహిళ, పురుష ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున క్యూ లైన్ లలో బారులు తీరారు. చాపాడు మండలం చిన్నగరువలూరు పోలింగ్ కేంద్రంలో వై.సి.పి కార్యకర్తలు తెదేపా ఏజెంట్ తలపగలకొట్టడంతో ఉద్రిక్తత చోటు చేసుకొంది. పలు ప్రాంతాల్లో వై.సి.పి వర్గీయులు ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థుల పై దాడులకు పాల్పడ్డారు. పుల్లంపేట మండలం దలవాయి పల్లెలో జనసేన కార్యకర్తలు ఇ.వి.ఎంలను ధ్వంసం చేశారు. దీంతో ఈ రెండు గ్రామాల్లో ఉద్రిక్తత చోటు చేసుకొంది. పలు పోలింగ్ కేంద్రాలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా మొదలైంది. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి తన భార్య వై.ఎస్ భారతి, కుటుంబ సభ్యులతో కలసి పులివెందులలో తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.

మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు మండలం చిన్నగురువలూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రం 158లో గ వై.సి.పి వర్గీయులు పోలింగ్ కేంద్రంలో వున్న తెదేపా ఏజెంట్ కుర్ర నరసింహులు బయటకు లాగి తలపగలగొట్టారు. ఈ పార్టీల నాయకులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకొంది. తీవ్రంగా గాయపడిన కుర్ర నరసింహులును చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మైదుకూరు తెదేపా అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ పోలింగ్ కేంద్రానికి చేరుకొని జరగిన సంఘటన పై ఆరా తీశారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి వై.సి.పి కార్యకర్తలను రెచ్చగొట్టి తమ ఏజెంట్ తల పగల గొట్టించడంతో చావు బ్రతుకల మధ్య వున్నారన్నారు.. ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రాల వద్దకు వెల్లి పోలింగ్ కేంద్రాల్లో కూర్చున్నతమ ఎజెంట్లను ఈడ్చుకు రావాలని కేసులు వుంటే నేను చూసుకుంటానంటూ వారి కార్య కర్తలను రెచ్చగొడుతున్నా రన్నారు. ఫలితంగా వై.సి.పి కార్యకర్తలు రెచ్చిపోతున్నారన్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వై.సి.పి నాయకులు దాడులకు పాల్పడు తుండడంతో ఏజెంట్లను పెట్టుకోలేని పరిస్థితుల్లో వున్నామన్నారు. కాగా చిన్నగురువ లూరు పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, డి.ఎస్పీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ దాడులకు పాల్పడిన -4లో

గుర్రంకొండ

పుష్పగిరికి వచ్చిన భక్తులకు మజ్జిగ వితరణ

విశాలాంధ్ర-చెన్నూరు: పుష్పగిరి బ్రహ్మోత్సవాలల్లో భాగంగా వచ్చిన భక్తులకు అక్షయ తృతీయ, కళ్యాణోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెన్నూరు, కాజీపేట శాఖలవారు సంయుక్తంగా పుష్పగిరి ఆలయ ప్రాంగణంలో వచ్చిన భక్తులకు చల్లటి మజ్జిగ, చల్లటి త్రాగునీరు ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. శుక్రవారం, శనివారం రోజులలో అక్షయ తృతీయ, కళ్యాణోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు చల్లటి మజ్జిగ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ఆదివారం రథోత్సవం సందర్భంగా కూడా మజ్జిగ ఏర్పాటు చేయడం జరుగిందని స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీవాణి కిషోర్ కుమార్ రెడ్డి, చీఫ్ మేనేజర్ వెంకటేశ్వరరావు, చెన్నూరు మేనేజర్ సుజిత, కాజీపేట మేనేజర్ స్పందన లు అన్నారు. వేసవిలో భక్తులకు చల్లటి మజ్జిగ ఏర్పాటు చేయడం సంతోషకరమని, బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులు చల్లటి మజ్జిగ తాగడం వలన మంచి ఊరట కలిగిందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

బి.మఠంలో ప్రశాంతంగా ఎన్నికలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండలంలోని 42పోలింగ్ బూత్ లో 85శాతం నమోదు అయింది. ఎన్నికల అధికారులు పర్యవేక్షణలో ప్రశాతంగా నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల కమీషనర్ పర్యవేక్షణలో మండల స్థాయి అధికారులు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద బ్రహ్మంగారి మఠం ఎస్ఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ పర్యవేక్షణలతో ఎన్నికలు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల లో ఓటు హక్కును ప్రజాప్రతినిధులు, ప్రజలు వినియోగించు కున్నారు. మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తన పలుగురాళ్లపల్లె పంచాయతీలోని తన స్వగ్రామమైన కొత్తపల్లెలో తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటును వినియోగించుకున్నారు. అదేవిధంగా జడ్పీటీసీ రామగోవిందారెడ్డి తన ఓటు హక్కును సొంత పంచాయతీ పలుగురాళ్ల పల్లెలో ఓటు వినియోగించుకున్నారు. ఎంపీపీ వీరనారాయణ రెడ్డి సొంత గ్రామం చెంచయ్యగారిపల్లెలో ఓటును వినియోగించుకున్నారు.

...న్యాయమే గెలుస్తుంది

(మొదటి పేజీ తరువాయి) చేశారు. సార్ కడప జిల్లా వేంపల్లి మండలం ఇడుపులపాయ ఎస్టేట్ మల్లెలమ్మ తల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో సోమవారం ఆమెతో పాటు భర్త బ్రదర్ అనిల్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా షర్మిల రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఎన్నికల సంఘం ఓటు హక్కు కల్పించిందన్నారు. ఈ ఎన్నికల్లో చాలామంది ఓటు హక్కు వినియోగించుకోవడం చూస్తే ఒక పండుగ వాతావరణం కనిపించిందన్నారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రతా పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ దుప ఎన్నికల్లో యువత ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ముందుకు రావడం అభినందనీయమన్నారు. చిన్నాన్న మాజీ మంత్రి వైయస్ వివేక హత్య విషయంలో తాను తన సోదరి డాక్టర్ సునీత రెడ్డిలు పోరాటం చేశామన్నారు. న్యాయం చేయమని కొంగు చాచి అడిగామన్నారు. కూడా తమ అభ్యర్థనను గౌరవించారని. అందుకే తాను ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. కడప మెంట్ పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో న్యాయం తప్పకుండా గెలుస్తుందని. ఆ నమ్మకం తనకు ఉందని పునరుద్ఘాటించారు.,

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియో జకవర్గ వ్యాప్తంగా సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దఫా కూడా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఓటు హక్కు వినియోగించేందుకు పోలింగ్ ప్రారంభంకాగా ఓటర్లు బారులు తీరారు. ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేందుకు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు చైతన్యవంతుల య్యారు. ప్రతి ఓటరూ వారి ఓటును వినియోగించు కోవాలన్న అధికారుల సందేశం సఫలీకృతఈతమైంది. ఓటు హక్కుపై అవగాహన కల్పించడంలో కూడా అధికారులు సక్సెస్ అయ్యారు. ఓటింగ్‌లో ఎలాంటి సాంకేతికపరమైన సమస్యలు తలెత్తలేదు. ఓటర్లు కూడా వారి ఓటును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవడం విశేషం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తును కట్టుదిట్టంచేశారు. అధికారులు సమాచారం మేరకు సాయంత్రం 5గంటల సమాయానికి 75.80శాతం నమోదైంది. ఎన్నికలు ముగిసే సమయానికి 80శాతం వరకు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మొత్తంమీద సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు:

పులివెందుల పట్టణంలో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అర్జిగ్‌సింగ్ ఠాకూర్ పరిశీలించారు. ఎన్నికల తీరు గురించి అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ సరళికి సంబంధించిన మరిన్ని అంశాలను ఆయన తెలుసుకున్నట్లు తెలిసింది.

ప్రొద్దుటూరులో పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాతంగా ముగిసాయి. ఉదయం 7గంటల నుండి ఎన్నికల సరళీ ప్రారంభం కాగా ఓటు వినియోగించు కోవడానికి ఓటర్లు బారులు తీరారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 268 పోలింగ్ బూతులలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 6గంటలకే పోలింగ్ ప్రారంభం అయింది. ప్రొద్దుటూరు వైసీపీ అభ్యర్థి రాచమల్లు ప్రసాద్ రెడ్డి తమ ఓటు హక్కును రామేశ్వరం పోలింగ్ బూత్‌లో వినియోగించుకున్నారు. అలాగే టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి కామనూరులో తమ ఓటు హక్కును వినియో గించు కున్నారు. ప్రొద్దుటూరులో సమస్యాత్మక గ్రామాలలో పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పా టుచేశారు. రాజుపాళెం మండ లంలోని చిన్నశెట్టిపల్లె గ్రామం లో మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి ఒక వృద్ధురాలికి పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకువెల్లగా అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది ప్రభాకర్ రెడ్డిని వెనుతిరిగి పంపారు. అలాగే ప్రొద్దుటూరు పట్టణంలోని కసెట్టి హైస్కూల్ వద్ద వైసీపీ, టీడీపీ నాయకులు గుమి కూడటంతో పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను పంపించారు. సాయంత్రం 6గంటలు అయినప్పటికి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కు కోసం వేచి ఉన్నారు. ప్రొద్దుటూరులో ఎన్నికలు ప్రశాతంగా నిర్వహించేందుకు పెద్దఎత్తున పోలీస్ సిబ్బందిని ఆయా కేంద్రాల వద్ద విధులను నిర్వర్తించడంతో ప్రశాతంగా పోలింగ్ జరిగింది.

పార్లమెంట్ ఈవీఎంలో సైకిల్ గుర్తు ఎక్కడ?

- బీజేపీ అభ్యర్థి గుర్తు విషయంలో ఓటర్లు గందరగోళం
- అవగాహన కల్పించడంలో కూటమి అభ్యర్థులు విఫలం

విశాలాంధ్ర-గాలివీడు: మండలవ్యాప్తంగా ప్రతీ పోలింగ్ బూతులో టీడీపీ మద్దతు ఓటర్లు ఓటు వేసే క్రమంలో పార్లమెంట్ ఈవీఎంలో సైకిల్ గుర్తు లేదంటూ అక్కడున్న పోలింగ్ అధికారులు,ఏజంట్ల దృష్టికి తీసుకురావడం ఆశ్చర్యాన్ని కలిగించిందని అధికారులు వ్యక్తం చేశారు.కూటమి అభ్యర్థులు పార్లమెంట్ కు బీజేపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కొంత విఫలమైనట్లు అర్థమౌతోంది. చాలావరకు చదువుకోని నిరక్షరాస్యులు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఓటు వేసే క్రమంలో కూటమి అభ్యర్థిని గమనించక పోవడంతో సైకిల్ గుర్తు లేదంటూ వాటి స్థానంలో ఇతర పార్టీలకు ఓట్లు బదిలీ అయినట్లుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఇదే విధంగా గందరగోళానికి గురై ఓట్లు బదిలీ జరిగివుంటే రాజంపేట బీజేపీ అభ్యర్థికి మాత్రం పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఓటు వేసిన దివ్యాంగులు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ దఫా సార్వత్రిక ఎన్నికల్లో చాలా హుషారుగా ఓటును సద్వినియోగం చేసుకున్నట్లు బయమ్మతోట సచివాలయ దివ్యాంగ ఉద్యోగి బాల వెంకటేసు తెలిపారు. ఎన్నికల కమిషన్ కూడా దివ్యాంగులకు అన్ని సౌకర్యాలు కల్పించిందన్నారు. ఈ దఫా దివ్యాంగుల ఓటు శాతం పెరిగినట్లు ఆయన వెల్లడించారు.

ఎలక్షన్ బూతులను సందర్శించిన కె. నాగరాజు

విశాలాంధ్ర -కడప : ఖాజీపేట మండల పరిధిలో ని ఖాజీపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సచివాలయ పరిధిలో ఉన్న ఎలక్షన్ బూతులలో 36 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడమైనది. ఈ క్యాంపులనుకొన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. నాగరాజు, జిల్లా ఎపిడిమాలాజిస్ట్ ఖాజీమొద్దీన్ ,అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వెంకటరెడ్డి ఎం. పి. హె హ. ఇ. ఓ. ప్రసాద్ పత్తూరు, సచివాలయం. ఖాజీపేట -1,2. ప్రార్ధమిక ఆరోగ్య కేం ద్రం విస్ట్ చేయడం జరిగింది మెడికల్ క్యాం పస్ తనిఖీ చేయడం జరిగింది చూచన లు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ ముబీన్. ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగ భూషణం ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మెడికల్ క్యాంపులో హాజరై ఉన్నారు . అందరికీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉండమని తెలిపారు.

...ప్రమాణస్వీకారం చేస్తా

(మొదటి పేజీ తరువాయి) సోమవారం ఆయన ఓటు హక్కు వినియో గించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల పైన ముఖ్యంగా పులివెందుల ప్రాంత ప్రజల పైన అపారమైన నమ్మకం ఉందన్నారు. కావున తమ బిడ్డనైనా నన్ను, వైఎస్ఆర్సిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని, మరల ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా త్వరలో ప్రమాణస్వీకారం చేస్తాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని చూసి ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తారని.. మీ బిడ్డ ముఖ్యమంత్రిగా మరలా మీ ముందుకు వస్తానని చెప్పారు. కడప జిల్లా ప్రజలు ఎంతో ప్రేమ చూపిస్తున్నారని ఎన్నటికీ మరువలేనని ఆయన వెల్లడించారు.

ఓటింగ్ సరళిని..

(మొదటి పేజీ తరువాయి) సమస్యలను చట్టసభలలో పరిష్కారం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ప్రజా స్వామ్యానికి మూల స్తంభమైన ఎన్నికల ప్రక్రి యలో ప్రతి ఓటరు పాల్గొనాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కెసి బాదుల్లా, వి.గంగా సురేష్‌లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలింగ్

విశాలాంధ్ర-రామసముద్రం: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది మండలంలో 39 వేల 360 ఓటర్లు ఉన్నారు సాయంత్రం 6 గంటలకు మండల లో 75 శాతం పోలింగ్ నమోదయింది ఎలవ నెల్లూరు కురిజల పంచాయతీ లు మినహా మిగిలిన పంచాయతీలలో ఓటర్లు క్యూ లైన్ లలో నిలబడ్డారు 2019 ఎన్నికలతో పోలిస్తే ఈ పర్యాయం ఓటర్లు ఎంతో ఓర్పుగా ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందుకు వచ్చారు రాత్రి 10 గంటల దాకా ఓటింగ్ జరిగే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు తెలిపారు.

బి కొత్తకోటలో ప్రశాంతంగా పోలింగ్

విశాలాంధ్ర-మదనపల్లె: దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రా ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహించారు సోమవారం జరిగిన ఎన్నికలలో బి కొత్తకోటలోని 53 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ప్రశాంతంగా పోలింగ్ జరిగింది ఓటు వేయడానికి తెల్లవారి ఏడు గంటలకే జనం బారులు తీరారు. వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడంతో ఓటు శాతం కూడా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి బెంగళూరు చెన్నై హైదరాబాదులో ఉన్న ప్రజలు తరలి వచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి సంఘటన జరగకుండా బి కొత్తకోట సిఐ సూరి నారాయణ బందోబస్తు నిర్వహించారు ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకుండా అప్పటికప్పుడు ప్రజలకు సూచనలు ఇస్తూ ఎలాంటి సంఘటన జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాలకు సంబంధించి 272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో పట్టణ పరిధిలో 62 పోలింగ్ కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో 210 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు.ఎండను సైతం లెక్కచేయకుండా 73.25శాతం ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఘర్షణలు అల్లాలకు పాల్పడకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.. బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు పోలీసు యంత్రాంగం తీసుకున్న నిర్ణయాలు సఫలీకృతమైందని చెప్పాలి. ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు పోటీ ఎత్తి క్యూ లైన్లలో బారులు తీరారు . మధ్యాహ్నం వేళలో కూడా క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అక్కడక్కడ చిన్న సమస్యలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మరి ఓటర్ నిర్ణయం ఎలా ఉంది అనే విషయం జూన్ 4వ తేదీన తేటతెల్లంకానుంది.

మదనపల్లి నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

చెదురుమదురు ఘటనల మినహా సజావుగా సాగిన ఎన్నికలు - ఉదయం నుండే క్యూలైనులో బారులు తీరిన ఓటర్లు

ఓటర్లకు అన్ని సదుపాయాలు కల్పించిన అధికారులు

విశాలాంధ్ర-మదనపల్లి : శాసనసభ, పార్లమెంట్ -2024 ఎన్నికలల్లో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.చెదురుమదురు ఘటనలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.సోమవారం ఉదయం 7 గంటల నుండే ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.ఎండను,ఉక్కపోతను సైతం లెక్క చేయకుండా ఓటర్లు ఆసక్తిగా ముందుకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.గ్రామీణ ప్రాంతాలలో పండుగ వాతావరణంలో ఎన్నికలు కొనసాగాయి. కొత్తగా ఓటు హక్కును పొంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకుంటున్న యువత దగ్గర నుంచి వయస్సు పైబడిన వృద్ధులు వరకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు,ప్రత్యేకంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి క్యూలైన్లకు సంబంధం లేకుండా వారిని ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి తోపులాటలు సమస్యలు తలెత్తకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.పట్టణంతో పోల్చితే గ్రామాల్లో ఓటర్లు ఓటు వేయడానికి అమితంగా ఆసక్తి కనబరిచారు. యువతీ, యువకులు, మహిళలు, పురుషులు, వృద్ధుల వరకు ప్రశాంత వాతావరణంలో ఓట్లు వేశారు. గ్రామాల నుంచి పట్టణాలకు వలస వచ్చి ఉద్యోగ,ఉపాధి వ్యాపార రంగాలలో కొనసాగుతున్న వారు సైతం వారి వారి స్వగ్రామాలకు తరలి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజాస్వామ్య గొప్పతనానికి నిదర్శనం.కాగా మే నెలలో ఎండలు మండుతున్నప్పటికీ వాతావరణంలో మార్పులు రావడం,వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండటంతో ఎండలు ప్రభావం నుంచి కాస్త ఉపశమనం కలిగింది.ఎన్నికల సరళిని పరిశీలించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితులను పరిశీలించడం జరిగింది.అంతే కాకుండా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ తమ కుటుంబ సభ్యులతో వెళ్ళి స్థానిక మునిసిపల్ ఉర్దూ హైస్కూల్ నందు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు.అలాగే స్వతంత్ర అభ్యర్థులు వారి వారి పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేశారు.అయితే ఈవియంలలో కొన్ని చోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తిన స్వల్ప వ్యవధిలోనే వాటిని పరిష్కరించడంతో యదావిధిగా పోలింగ్ కొనసాగింది.అయితే ఓటర్లు ఎవరు వైపు మొగ్గు చూపారనే విషయం తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

ఓటు హక్కును వినియోగించుకున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం కమలాపురం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తన ఓటు హక్కును మాచిరెడ్డిపల్లె పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం మండల పరిధిలోని కోకటం గ్రామంలో ఉదయం చిన్నపాటి ఘర్షణ మొదలైంది. వైఎస్ఆర్సిపి నాయకుడుకరుణ్ రెడ్డి టిడిపి ఒక నాయకుల పై రాలు రువ్వారు కోగటం ఎన్నికల బూతు లో తమ ఏజెంట్లను ఉంచకూడదని ఉద్దేశంతో టిడిపి నాయకులపై రాలు దాడి చేయడం జరిగింది. అయితే ఈ దాడిలో ఎవరికి ఎలాంటి గాయం కాలేదు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి అభ్యర్థి కృష్ణ చైతన్య రెడ్డి మాటల సంభాషణ జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న డీఎస్పీ సుధాకర్ స్థానిక ఎస్సై ఋషికేశవరెడ్డి లు గొడవను సద్దుమణిచారు. అనంతరం పోలింగ్ ప్రశాంత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా నిజ వర్గంలోని పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి . పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి లు ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న సర్పంచ్ దంపతులు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలంలోని పోరుమామిళ్ల బలిజ కోట బూతు నెంబర్ 58లో పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, ఆయన సతీమణి జేసింతలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ఓటర్లకు సూచించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణంలోని అంగన్వాడీ కేంద్రం బూత్ నెంబర్ 52లో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఆయన సతీమణి

తులశమ్మ కుమారులు గోపీనాథ్ రెడ్డి, ఆదిత్యరెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మెయిన్ స్కూల్, బూత్ నెంబర్ 55లో శ్రీశ్రీశ్రీ శివరామానంద స్వామి తన ఓటు హక్కును వినియోగించుకొన్నారు.

చెదురు మదురు ఘటనల మధ్య పోలింగ్

తహసిల్దార్‌పై దాడికి యత్నం

విశాలాంధ్ర- గుర్రంకొండ: మండలంలోని 43 బూత్లను ఐదు సెక్టార్లుగా విభజించి ఓటింగ్ సరళిని ఎన్నికల నిర్వహించారు. అయితే కొన్ని గ్రామాలలో చెదురుముదురు ఘటనలతో సిఆర్పిఎఫ్ బలగాలు లాటి చార్జి నిర్వహించడంతో అనేక మంది యువకులకు గాయాలయ్యాయి గిరికొండపల్లి బూత్ లో తహసిల్దార్ పై అక్కడి అల్లరిముకలు దాడికి ప్రయత్నించారు . సంఘుసముద్రంలో చెదురు ముదురు సంఘటనలతో సంఘటనల మధ్య ప్రజలు ప్రశాంతత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు

కడప నగరంలో పోలింగ్ ప్రశాంతం

ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ప్రశాంతంగా పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ బూతుల వద్ద ఓటర్లు బారులు తీరారు కడప టిడిపి అభ్యర్థి మాధవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి రైల్వే స్టేషన్ రోడ్డులోని పిఎఫ్ ఆఫీస్ వద్ద ఉన్న పోలింగ్ బూత్ లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంజాద్ భాష మద్రాస్ రోడ్ లోని ఉర్దూ స్కూల్ నందు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి టీ కే అఫ్జల్ ఖాన్ తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. కడప నగర మేయర్ సురేష్ బాబు చిన్న చౌక్ లోని వాణి విద్యాల యం నందు తమ వినియో గించుకున్నారు. జిల్లా ఎన్ని కల అధికారి విజయ రామ రాజు నగరంలోని ప్రకాష్‌నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 251వ పోలింగ్ బూత్‌తో ఓటుహక్కును వినియోగిం చుకున్నారు. కడప నియోజకవర్గ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకపోగా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్‌కేంద్రాల వద్ద బారులు తీరిన ప్రతి ఒక్కరికీ ఓటువేసే అవకాశాన్ని అధికారులు కల్పించారు. కడప నగరంలోని అన్ని పోలింగ్ స్టేషన్లను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించారు.

సలాం పోలీస్ అన్న: కడప నగరంలోని గూడూరు హరిజనవాడ వక్కల పేటలో పోలింగ్ స్టేషన్ ఓ పోలీసు మానవత్వం చాటుకున్నాడు ఓటు కోసం నడవలేని స్థితిలో వచ్చిన ఓ వృద్ధురాలిని భుజాలపై ఎత్తుకొని ఓటు వేయించి ఆటోలో పంపించారు అక్కడ ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు సలాం పోలీసు అన్నా అంటూ అభినందించారు.



పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి) ఎమ్మెల్యే అనుచరుల పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మైదుకూరు ఆర్.ఓ చంద్రమోహన్ మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

ఇ.వి.ఎంలు ధ్వంసం: అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజక వర్గంలోని పుల్లంపేట మండలం దలవాయిపల్లెలో 192 పోలింగ్ కేంద్రంలో జనసేన కార్యకర్తలు ఇ.వి.ఎంలను ధ్వంసం చేశారు. వై.సి.పి కార్యకర్తలు బలవంతంగా పోలింగ్ కేంద్రంలోకి చొరబడ్డారు. జనసేన ఏజెంట్ రాజారెడ్డిని బయటకు లాగి అపహరించారు. తమ ఏజెంట్ ను కిడ్నాప్ చేశారని జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పోలింగ్ కేంద్రంలోని ఇవిఎంలను ధ్వంసం చేశారు. కూటమి నాయకులు, వై.సి.పి నాయకులు వాగ్వివాదానికి దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకొంది. ఈ విషయాన్ని రైల్వేకోడూరు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ లీలారాణి జిల్లా ఎన్నికల అధికారి ఎం అభిషిక్త్ కిశోర్, జిల్లా ఎస్పీ క్రిష్ణారావు కు ఫిర్యాదు చేశారు. వెంటనే అధికారులు స్పందించి కొత్త ఇవిఎం లు ఏర్పాటు చేసి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మొదలయ్యేలా చర్యలు తీసుకోవడంతో పోలింగ్ కొనసాగింది.

పలు పోలింగ్ కేంద్రాల్లో చెదురు ముదురు సంఘటనలు: జిల్లాలోని పలు మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో చెదురు ముదురు సంఘటనలు చోటు చేసుకోవడంతో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు మండలం కొండూరు గ్రామంలో 221,222 బూత్ ల వద్ద జనసంచారం ఎక్కువగా వుండడంతో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు ఎన్నికల అధికారులకు అభ్యంతరం వ్యక్తం చేశారు.. దీంతో అగ్రహం వ్యక్తం చేసిన చెంగల్రాయుడు కారు పై వై.సి.పి కార్యకర్తలు రాళ్ల తో దాడి చేయడంతో అద్దాలు పగిలాయి పుల్లంపేట మండలం పాపక్కగారిపల్లెలో వై.సి.పి వర్గీయులు తెదేపా ఏజెంట్ పై దాడి చేయడంతో పాటువాహనం ధ్వంసం చేసి ఏజెంట్ ఫారాలను లాక్కెళ్లి ఏజెంట్ ను కిడ్నాప్ చేశారు. అలాగే నక్కలపల్లి లో జన సేన నాయకులు నక్కల సుబ్రమణ్యం ను చితక బాదారు. మల్లెవారిపల్లెలో టిడిపి కార్యకర్త జడ సుబ్రమణ్యంను చితక బాదారు. రాజంపేట పట్టణం నారపురెడ్డిపల్లెలోని 162 పోలింగ్ బూతులో వై.సి.పి, టిడిపి కార్యకర్తలు కర్రలు, రాళ్లతో దాడులకు పాల్పడడంతో పలువురు గాయపడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చెదరగొట్టారు. గుఱ్ఱంకొండ మండలం మామిళ్ళ వారి పల్లి లో ఇరువర్గాలు ఘర్షణకు దిగగా పోలీసులు అదుపులోకి తెచ్చారు. ఎర్రగుంట్ల మండలం పెదనపాడు గ్రామంలో టిడిపి, వై.సి.పి కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో పరస్పరం రాళ్ళు విసురుకున్నారు. ఖాజీపేట మడంలం పుల్లూరు పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం కాకర్యకర్త పై వై.సి.పి నాయకులు తల పై దాడి చేయడంతో తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. లక్కిరెడ్డిపల్లె మండలం చౌటపల్లె పోలింగ్ కేంద్రం వద్ద వై.సి.పి, తెదేపా కార్యకర్తలు ఘర్షణ పడడంతో ఉద్రిక్తత చోటు చేసుకొంది. అడిషనల్ ఎస్పీ హైమావతి, డి.ఎస్పీ శ్రీధర్ లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు.మైలవరం మడలం ఏ కంబాలదిన్నె గ్రామంమలో వై.సి.పి మండల అధ్యక్షురాలు సావిత్రి కారును తెదేపా వారు ధ్వంసం చేశారు. కడప నగరంలోని 28వ డివిజన్ లోని 167 పోలింగ్ బూతు వద్ద డిప్యూటీ ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాష సోదరుడు అహ్మద్ బాష ఓటర్లను ప్రలోభ పెడుతున్నారన్న సమాచారం తెలుసుకుని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులురెడ్డి అక్కడికి చేరుకున్నారు. దీంతో ఇరువర్గాల వాగ్వివాదానికి దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకొంది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్న ముఖ్యమంత్రి: ప్రస్తుత ముఖ్యమంత్రి, పులివెందుల వై.సి.పి అభ్యర్థి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి వై.ఎస్ భారతి, కుటుంబ సభ్యులతో కలసి ఉదయం 7.35 గంటలకు పులివెందులలోని బాకరాపురం 138-129 పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లుగా మీ బిడ్డ చేసిన మంచిని మీరంతా చూశారని, వై.సి.పి ప్రభుత్వంలో మీరు లబ్ధిపొందారని భావిస్తే మన ప్రభుత్వానికి ఓటు వేయాలని ,అదే మీ భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తుందన్నారు. అంతకు ముందుగా ఎక్స్ ఖాతా లో నా అవ్వా తాతలందరూ, నా అక్క చెల్లెమ్మలందరూ, నా అన్నదమ్ములందరూ, నా రైతన్నలందరూ, నా యువతీ యువకులందరూ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ , మైనార్టీలందరూ కదలి రండి, తప్పకుండా ఓటు వేయండి అంటూ ట్వీట్ చేశారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్న వై.ఎస్ షర్మిల: ఏ.పి.సి.సి అధ్యక్షురాలు, ఎం.పి అభ్యర్థి వై.ఎస్ షర్మిలారెడ్డి తన భర్త అనిల్ కుమార్ తో కలసి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ లో నివాళులర్పించారు. అనంతరం ఇడుపులపాయ గ్రామంలోని మల్లెలమ్మ పోలింగ్ బూత్ 261లో తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం ఆమె పులివెందుల, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు, కడపలలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. వై.ఎస్ షర్మిలారెడ్డి మాట్లాడుతూ ఇవిఎంలు ధ్వంసం చేసిన వారి పై చర్యలు తీసుకుని అభ్యర్థిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దాడులు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

పలువురు ప్రముఖులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ప్రముఖులు:

జిల్లా ఎన్నికల అధికారి వి విజయరామరాజు నగరంలోని ప్రకాష్ నగర్ మునిసిపల్ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.అలాగే అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాయచోటి లో తన ఓటు ను వేశారు. అలాగే అనకాపల్లి పార్లమెంట్ బి.జె.పి అభ్యర్థి సి.ఎం రమేష్ నాయుడు ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకొని అనకాపల్లికి బయలుదేరు వెళ్లి పోయారు. అలాగే కడప వై.సి.పి ఎం.పి అభ్యర్థి వై.ఎస్ అవినాష్ రెడ్డి పులివెందులలోని బాకరాపురం పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. కడప అసెంబ్లీ తెదేపా అభ్యర్థి ఆర్ మాధవిరెడ్డి, ఆమె భర్త పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులురెడ్డి పి.ఎం కార్యాలయం సమీపంలోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.కడప జిల్లావ్యాప్తంగా 5గంటల సమయానికి 72.85శాతం ఓట్లు పోలయ్యాయి.కడపలో 60.12,బద్వేల్ 73.25, పులి వెందుల 75.08, కమలాపురం 75.16,జమ్మలమడుగు లో 78.55, ప్రొద్దుటూరు 72.26, మైదుకూరు లో 78.19 శాతం ఓట్లు పోల. అన్న మయ్య జిల్లాలో 125 - రాజంపేట - మొత్తం ఓటర్లు 2,41,200 - పోల్ అయిన ఓట్లు 1,78,682 - 74.08శాతం పురుషులు (పోల్): 85687 (72.88),మహిళలు (పోల్) 93704 (75.80%) (%షేశ్రీ 1,23,617) థర్డ్ జెండర్ (పోల్) - 0 (0%) (06) పోలింగ్ నమోదయ్యింది.

అన్నమయ్య జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



విశాలాంధ్ర-పీలేరు: జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ జరుగుతోందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. సోమవారం సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని 1609 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ఓటింగ్ సరళి జరుగుతోందన్నారు. జిల్లాలో మధ్యాహ్నం 1.00 గంటకే 45% పోలింగ్ నమోదు కావడం జరిగిందని ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సాయంత్రం 6 గంటల వరకు క్యూ లైన్ లో ఉన్న ఓటర్లందరికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని క్యూలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలని ఎన్నికల నిర్వహణాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యూ లైన్ లో ఉన్న ఓటర్ల గుర్తింపు కార్డులను పరిశీలించి పోలింగ్ కేంద్రాలలో వసతులు ఎలా ఉన్నాయి, పోలింగ్ ఎలా జరుగుతోందని ఓటర్లను అడిగి తెలుసుకున్నారు.

ప్రతి బిడ్డకు తొలి గురువు అమ్మ

అను అకాడమీ డైరెక్టర్ రాధ

విశాలాంధ్ర- చెన్నూరు : ఎన్ని జన్మ లెత్తిన కన్నతల్లి రుణం తీర్చుకోలేమని అనురాధ అకాడమీ డైరెక్టర్ సిరంగి రాధ అన్నారు. చెన్నూరులోని మాతమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం భజన గురువు చిన్న రాజా ఆధ్వర్యంలో మాతృదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆలయ భజన బృందంలోని తల్లులందరికి శాలువ కప్పి సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువు, దైవం అని ఏనాడో మన పెద్దలు చెప్పారన్నారు. అందరికన్నా ప్రథమ స్థానం తల్లికి ఇచ్చారని గుర్తు చేశారు. తల్లి ప్రేమ వెలకట్టలేనిద న్నారు. అనంతరం చిన్న రాజా మాట్లాడుతూ మాతృ మూర్తుల మధ్య మదర్స్ డే వేడుకలు జరపడం తనకెం త సంతోషంగా ఉందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి తల్లులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిరంగి నాగ రత్నమ్మ, పెంచలమ్మ, వెంకటమ్మ, సిరంగి అనుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కమలాపురం మండలంలోని పెద్ద చెప్పలి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పోలింగ్ కేంద్ర వద్ద బందోబస్తు ఏర్పాట్లు, క్యూ లైన్ పరిశీలించి సజావుగా, పారదర్శకంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఎటువంటి ఘటనకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు.

సోమవారం కడప నగరం రైల్వే స్టేషన్ రోడ్ లోని సి.ఎస్.ఐ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్ లో తన అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ్ కౌశల్

అన్నమయ్య జిల్లాలో రాత్రి 9 గంటల వరకు పోలైన ఓట్లు

జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 14,26,834

ఇప్పటివరకు పోలైన ఓట్లు: 10,57,110 (74.09%)

లి లిపురుషులు (పోల్): 5,12,918 (మొత్తం-700380) (73.23%)

మహిళలు (పోల్) 5,44,138 (మొత్తం 7,26,327) (74.92%)

థర్డ్ జెండర్ (పోల్) - 54 (127)(42.52%)

నియోజకవర్గాల వారి వివరాలు

125 - రాజంపేట - మొత్తం ఓటర్లు 2,41,200 - పోల్ అయిన ఓట్లు 1,78,682 - 74.08శాతం

127 - కోడూరు (ఎస్.సి) - మొత్తం ఓటర్లు 2,04,466 పోల్ అయిన ఓట్లు 1,48,285 - 72.52శాతం

128 - రాయచోటి - మొత్తం ఓటర్లు 2,55,168 - పోల్ అయిన ఓట్లు 1,82,355 - 73.03శాతం

162 - తంబళ్లపల్లి - మొత్తం ఓటర్లు 2,24,802 - పోల్ అయిన ఓట్లు 1,72,832 - 76.88శాతం

163 - పీలేరు - మొత్తం ఓటర్లు 2,34,608 - పోల్ అయిన ఓట్లు 1,80,839 - 77.08శాతం

164 - మదనపల్లి - మొత్తం ఓటర్లు 2,66,590 - పోల్ అయిన ఓట్లు 1,90,117 - 71.31శాతం

మదనపల్లి మండలం వలసపల్లి పోలింగ్ కేంద్రం వద్ద నిలిచిపోయిన విద్యుత్ సరఫరా.. ఇబ్బందులు పడ్డ ఓటర్లు

వైఎస్ఆర్ కడపజిల్లా, అన్నమయ్యజిల్లాలో జరిగిన పోలింగ్ దృశ్యమాలిక

లక్కిరెడ్డిపల్లిలో ఉదయం ఏడు గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన జనాలు

ఓటు హక్కును వినియోగించుకున్న కడప టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి

ఎర్రగుంట్ల పట్టణంలోని జెడ్పి ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం లో పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్

కమలాపురం మండలం పెద్ద చేపలి పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ప్రజలు

బద్వేలు మున్సిపాలిటీ ఎస్సీ హాస్టల్ బూత్ నెంబర్ 241లో ఓటు హక్కు వినియోగించుకున్న వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థురాలు డాక్టర్ దాసరి సుధమ్మ, మరియు వారి కుటుంబ సభ్యులు

పోలింగ్ కేంద్రాలలో

పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మండలంలోని జాండ్లవరం, ఎన్.ఎర్రబల్లి పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, క్యూ లైన్ పరిశీలించి సజావుగా, పారదర్శకంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎటువంటి ఘటనకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు.

ప్రశాంతంగా ఎన్నికలు

విశాలాంధ్ర –మైలవరం : మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని ఏ.కంబాలాదిన్నె గ్రామంలో ఎంపిపి వాహనాన్ని కొందరు దుండుగులు ధ్వంసం చేశారు. మొత్తం మీద ప్రశాంతంగా జరిగాయి. కొండాపురం మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

రామాపురంలో ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర– రామాపురం: మండలంలో 13 గ్రామపంచాయతీ పరిధిలోని 32 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం ఓట్లు పోలయ్యాయి. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలుగా పోలీసులు శాంతిభద్రతలు పర్యవేక్షణలో తీసుకున్నారు పోలింగ్ కేంద్రాల వద్దకు ఎండలు సైతం మహిళా ఓటర్స్ వృద్ధులు వికలాంగులు పోలింగ్ కేంద్రాల వద్దకు బారులు తీరడం విశేషం. మండలంలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్దకు 5 మొబైల్ టీంలు రెండు స్పెషల్ టీంలు విస్తృతంగా తిరిగాయి. గతంలో ఎన్నడూ కూడా చూడని విధంగా ఎన్నికలు జరగడం పట్ల ప్రజలు ఓటర్లు ఊపిరి పిలుచుకున్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన స్వగృహం లోని ఎర్రమ రెడ్డి గారి పల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో ఆయన స్వగృహంలో బయ్యా రెడ్డి గారి పల్లెలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఓటర్లు ఎండ తీవ్రతకు తట్టుకోలేక సాయంత్రం పొద్దుబోయే వరకు కూడా పోలింగ్ కేంద్రాల వద్ద బాలు తీరడం విశేషం. చిట్లూరు నల్లగుట్టపల్లి పంచాయతీలోని కొత్తపల్లి. సూర్యనారాయణపురం .పోలింగ్ కేంద్రాల్లో రాత్రి పొద్దు పోయే వరకు ఎన్నికల సిబ్బంది ఓటలతో ఓట్లు వేయించడం విశేషం.

పోతబోలు పోలింగ్ కేంద్రం వద్ద

టీడీపీ,వైసిపి డిస్యుం.. డిస్యుం

విశాలాంధ్ర–మదనపల్లి: మదనపల్లె పోతబోలు పోలింగ్ కేంద్రం వద్ద టిడిపిఐవైసిపి నాయకుల మధ్య వార్‌వన్‌సైడ్‌గా మారింది. ఓటర్లను ప్రభావితం చేస్తూ, ప్రచారంచేస్తున్నారని వైసీపీ నేతలపై టీడీపీ నాయకులు గొడవకు దిగారు. దీంతో టిడిపి నాయకులు వైసిపి నాయకులపై ఎదురుదాడికి దిగడంతో పోతబోలులో ఉద్రిక్తత నెలకొంది. ఇరువర్గాలు పోలీసుల సమక్షం లోనే పరస్పర దాడులకు పాల్పడ్డారు. దొంగ ఓట్లు వేయడానికి వస్తే ఒప్పుకునేది లేదని వైసిపి నాయకులు హెచ్చరించారు. ఇవిఎంలు మదనపల్లికి తరలించకుండా అడ్డుకుంటామని టీడిపి నేతలు హెచ్చరించారు. దీంతో కొంతసేపు గ్రామములో ఉద్రిక్తత వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.

చెదురు ముదురు ఘటనలు మినహా

రాజంపేటలో పోలింగ్ ప్రశాంతం

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు, ముఖ్య నాయకులు -ఉదయం నుండే బారులు తీరిన ఓటర్లు

రాజంపేట నియోజకవర్గంలో 70.30 శాతం పోలింగ్

విశాలాంధ్ర –రాజంపేట: రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు చెదురు ముదురు ఘటనలు మినహాయించి ఎన్నికలు ప్రశాంతగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద జనాలు బారులు తీరారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారులు ఓటర్లకు చలువ పందిళ్లతో పాటు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డి.ఎస్.పి వీఎన్కే చైతన్య ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఎలాగడ్డ 134–ఏ పోలింగ్ కేంద్రంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ తంబెల్ల వేణుగోపాల్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొండ్లోలోపల్లె, సీతారామపురం, శవన వారి పల్లెల్లో స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నప్పటికీ ఉద్రిక్త పరిస్థితులకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు పోలీసులు, అధికారులు సమన్వయంతో వివాదం సద్దుమణిగి ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా సాగాయి. నారపు రెడ్డి పల్లిలో టీడీపీ, వైసీపీ వర్గీయులకు మధ్య జరిగిన కర్రల దాడిలో ఇరువర్గాల వారు గాయపడి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై పోలీసులు ఇరు వర్గాల వారిపై కేసును నమోదు చేశారు. పోలింగ్ ముగిసే సమయానికి 125 రాజంపేట నియోజక వర్గంలో 70.30 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్ కృష్ణ తెలిపారు.

చౌటపల్లె పోలింగ్ కేంద్రం వద్ద ఘర్షణ

ఇరువర్గాలను చెదరకొట్టిన అడిషనల్ ఎస్పీ హైమావతి, డిఎస్పీ శ్రీధర్

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లి : మండలంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం అక్కడక్కడ చిన్న చిన్న గొడవలు చోటు చేసుకున్నాయి. అనంతపురం గ్రామ పంచాయతీ 32వ పోలింగ్ కేంద్రం చౌటపల్లి వద్ద తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో అడిషనల్ ఎస్పీ హైమావతి, డిఎస్పీ శ్రీధర్ రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టి పోలింగ్ ఆగిపోకుండా సాఫీగా జరిపించారు. ఈ సందర్భంగా చౌటపల్లె బూత్ నెంబర్ 32లో ఉదయం 12 గంటల సమయంలో తెలగుదేశం పార్టీ కార్యకర్త పోలీంగ్ కేంద్రం లోపలికి వెల్లగానే వైసీపీ ఏజెంట్లు ప్రతీ సారి లోపలికి ఏమి పని ఉంటుందని ఇరువురు మాట మాట పెరిగి పెద్ద గొడవకు దారితీసింది. టిడిపి, వైసీపీ కారకర్తలు మధ్య ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాలు రాళ్ల రువ్వుకున్నారు. గ్రామస్తులు అంతా బయబ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే రాయచోటి నియోజవర్గ అదనపు ఎస్పీ హైమావతి, డిఎస్పీ శ్రీధర్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని గొడవను ఆపివేశారు. గొడవ జరిగిన వెంటనే రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి, ఎంపిపి సుదర్శన్ రెడ్డిలు ఇరువురికి సర్ది చెప్పి యధావిధిగా పోలీంగ్ కొనసాగేలా చూడాలని అధికారులను కోరారు. అలాగే చంచర్లపల్లె, బి.యర్రగుడి, దప్పేపల్లె, రెడ్డివారిపల్లె, అనంతపురం పోలీంగ్ కేంద్రాల వద్ద చిన్నచిన్న గొడవలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. సాయంత్రం వరకు పోలీంగ్ ప్రశాంతంగా జరిగింది. సిఐ జీవన్ గంగనాధబాబు, ఎస్.ఐ. విష్ణువర్ధన్, మొబైల్ టీమ్, పోలీసులు పాల్గొని 33వ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఇండియన్ కూటమి అభ్యర్థి గాలి చంద్ర

విశాలాంధ్ర - కమలాపురం : ఇండియా కూటమి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ఓటు హక్కు వినియోగించుకున్న గాలి చంద్ర కడప నగరంలోని ఎర్రబడిలో 120 పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎన్నికల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత యువకులు కార్మిక సంఘం ఇతర ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛం దంగా వినియోగించుకుంటున్నారని తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

విశాలాంధ్ర-గాలివీడు: మండలవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.సోమవారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు.మధ్యాహ్నం వేసవి దృష్ట్యా ఉష్ణోగ్రతలు పెరగడంతో కొంత మందకొడిగా పోలింగ్ జరిగినప్పటికీ సాయంకాలం ఒక్కసారిగా ఓటర్ల సంఖ్య పెరగడంతో 6 గంటల వరకూ క్యూ లైన్లో ఉన్నవారికి రాత్రి వరకూ ఓటింగ్ వేసుకునే అవకాశం పోలింగ్ అధికారులు కల్పించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్య డంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కో కుండా ఓటర్లు సజావుగా ఓటుహక్కును వినియోగించుకున్నారు.

సుండుపల్లిలో 79శాతం పోలింగ్ నమోదు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల వ్యాప్తంగా సోమవారం ఉదయం నుండి సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అధికారులు మాక్ పోలింగ్ నిర్వహించారు.మండల వ్యాప్తంగా ఉన్న 52 పోలింగ్ బూతుల్లో పోలింగ్ నిర్వహించారు. 6 పోలింగ్ బూత్లలో ఏవిఎంలు మొరాయించిన తిరిగి పనిచేయడంతో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసిన మధ్యాహ్నం ఎండ తీవ్రతతో ఆలస్యంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చినవారికి ఓట్లు పూర్తి అయ్యేవరకు అధికారులు రాత్రి 8 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి తాసిల్దార్ జరిన వివరణ కోరగా పోలింగ్ కేంద్రాలలో 79 -82 శాతం ఓట్లు పోల్ అయ్యాయన్నారు.

సిద్దవటం మండలంలో 70 శాతం పోలింగ్ నమోదు

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలో 70 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఆర్.ఓ మోహన్ రావు తెలిపారు. సిద్దవటం మండలంలోని 40 పోలింగ్ కేంద్రాలలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంతగా ఎన్నికలు జరిగేలా పోలీసులు చర్యలు చేపట్టారని ఆయన తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల నియోజకవర్గంలో పలువు రు ప్రముఖులు సోమవారం ఓటు హక్కు వినియోగించు కున్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని భాకరాపు రంలో ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి వైయస్ భారతి రెడ్డి, అలాగే కడప పార్లమెంట్ వైసిపి అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి, అదేవిధంగా వేంపల్లి బాలుర పాఠశాలలో మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి, సతీమణి అలివేలమ్మ, సింహాద్రిపురం మండలం కాంపల్లె గ్రామంలో టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి. వేంపల్లి మండలం ఇడుపులపాయ ఎస్టేట్ మల్లెలమ్మ పల్లి గ్రామంలో కడప పార్లమెం ట్ అభ్యర్థి షర్మిలారెడ్డి, అలాగే పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బిటెక్ రవి సింహాద్రిపురం మండలం స్వగ్రామం కసనూరులో ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఎన్నికలు ప్రశాం త వాతావరణంలో సాగడం వల్ల వారు తృప్తి వ్యక్తం చేశారు.

పోలింగ్ కేంద్రాల్లో స్వల్ప ఘర్షణలు

అట్లూరులో ప్రశాంతంగా జరిగిన పోలింగ్

విశాలాంధ్ర-అట్లూరు : మండలం కుంభగిరి గ్రామపంచాయతీలోని ఎస్ వెంకటాపురం గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి టిడిపి నాయకులు స్వల్ప తోపులాట మినహా ఇస్తే మండలంలోని 25 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కామసముద్రం లో వృద్ధుడు సహాయకుని ద్వారా ఓటు వేసే విషయమై పోలింగ్ కేంద్రం వద్ద ఇరు వర్గాల వారు తోపు లాటకు దిగారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమై ఘర్షణ జరగకుండా చర్యలు చేపట్టారు. ఎస్ వెంకటాపురంలో టిడిపి ఏజెంట్ ను వైసిపి వర్గీయులు లోబరుచుకున్నారన్న విషయమై ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణకు దారి తీసింది. వెంటనే అట్లూరు ఎస్సై కేసిరాజు అప్రమత్తమై ఘర్షణలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు. వేమలూరు పోలింగ్ కేంద్రం వద్ద ఒకరి ఓటు మరొక రువేస్తున్నారన్న విషయమై ఇరు వర్గాల ఏజెంట్లు మధ్య వాగ్వాదాలు జరిగాయి. ఎన్నికల సరళని పరిశీలించేందుకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మం చూరి సూర్యనారాయణ రెడ్డి, క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, మండల సీనియర్ నాయకులు నంద గోపాల్ రెడ్డి, అట్లూరు ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్యలు అట్లూరు వరికుంట కుంభగిరి ఎస్ వెంకటాపురం వేము లూరు కొండూరు గ్రామాల్లోని పోలింగ్ పరిశీలించారు.

పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర-కలసపాడు : కలసపాడు మండలములో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ బూతుల వద్ద ఓటర్ల బారులు తీరి తమ ఓటును వినియోగిన్చు కున్నారు మండములోని కలసపాడు పోలింగు బూతు నెంబరు 18, 21 ఈవి యంలు గంటల పాటు పనిచే యకపోడముతో పోలింగ్ ఆలస్యముగా మొదలయింది. సమస్యాత్మక గ్రామా లైనా రాజుపాలెం, మహానందిపల్లి, చిం తలపల్లి గ్రామ పంచాయితీలలో ఎలాం టి ఘర్షణలు జరగకుండా పోలీసలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు. పెండ్లిమర్రి పోలింగ్ బూతుల్లో ఈవి యం ఉదయాన్నే పనిచేయక రాత్రి 8 గంటలకు కూడా పోలింగు పూర్తి కాలేదు.

100 మందిపై హత్యాయత్నం కేసు నమోదు చేస్తాం: ఎస్.పి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూ రు మున్సిపాలిటీ పరిధిలోని మూల బాట వీధి లోని 88 పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిం చిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చాపాడు మండలం చిన్న గురువలూరులో జరిగిన టిడిపి ఏజెంట్ దాడి ఘట నపై జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ సీరియ స్ అయ్యారు. ఘర్షణకు పాల్పడిన 100 మంది మీద హత్యాయత్నం కేసు నమోదు చేస్తున్నాం కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. కొన్ని చోట్ల మినహా జిల్లాలో ఎన్నికలు ప్రశాంతం గా జరుగుతున్నాయి అన్నా రు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ హెచ్చరిం చారు. ఆయనతో పాటు డిఎస్పి సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : నియోజకవర్గంలో పటిష్టమైన పోలీసు పహారా మధ్య సోమవారం సదును మదును సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన ఓటింగ్ మందకొడిగా మొదలయ్యి మధ్యాహ్ననికి వేగవంత మైంది. ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు కొరముట్ల శ్రీనివాసులు తన స్వగ్రామం రెడ్డివారిపల్లిలో, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లి గ్రామపంచాయతీ లోని అమృతవారి పల్లిలో, స్వతంత్ర అభ్యర్థులు తమ స్వగ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూటమి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు, జనరల్ ఏజెంట్లు అడుగడుగునా ఓటింగ్ సరళిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించిన వెంటనే ప్రత్యామ్నాయం ఈవీఎంలను ఏర్పాటు చేసి ఓటింగ్ ను కొనసాగించారు. కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గవర్నమెంట్ హైస్కూల్ లో 77 పోలింగ్ బూత్ లో 1490 ఓట్లకు ఒకే పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం వలన రాత్రి 7 గంటల పైన కూడా పోలింగ్ కొనసాగింది.ప్రతి పోలింగ్ బూత్ లో ఓటర్లు తక్కువ గా ఉన్నా రెండు క్యూలు ఏర్పాటు చేశారు.గవర్నమెంట్ హైస్కూల్లో ఒకే బూత్ ఏర్పాటు చేయడం వలన మహిళా ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కన్నె కుంట ఎస్టీ కాలనీకి చెందిన నాగినేని వెంకటస్వామి 80 ఓటు వేయడానికి క్యూలో నిలబడి కుప్పకూలి కింద పడిపోయాడు. వృద్ధులు, అనారోగులు, వికలాంగులు ఓటు వేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారిని పట్టించుకునే నాథుడే లేడు.అయినా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని పోలింగ్ బూత్ ల సమీపంలో వైసిపి, కూటమి నాయకులు కార్యకర్తలు ఒకరిపై మరొకరు ఆరోపణలు ప్రతీ ఆరోపణలు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నా యి.వెంటనే అర్బన్ సిఐ టి బాబు సంఘటనా స్థలానికి వచ్చి ఇరువర్గాలకు సర్ది చెప్పినా వినక పోవడంతో కేంద్ర బలగాలు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. పుల్లంపేట మండలంలోని దళవాయి పల్లి 192 పోలింగ్ బూత్ లో కూటమి ఏజెంట్ పైన, ఇవిఎం ల పైన, వైసిపి అల్లరి మూకలు దాడి చేసి గాయపరిచారని, జనసేన ఏజెంట్ ను కిడ్నాప్ చేయడంతో కూటమి నాయకులు ముక్కారుపానం దరెడ్డి, బత్యాల చంగల్ రాయులు, గద్దం చంగల్ రాజు, పులపత్తూరు రామసుబ్బారెడ్డి, కట్టా గుండయ్యానాయుడు తదితరులు మా ఏజెంట్ల కు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఆందోళన దిగారు.వైసిపి వారు కూటమి ఏజెంట్ల ను కిడ్నాప్ చేసి రిగ్గింగ్ కు పాల్పడే ప్రమాదం ఉందని ఆరోపించారు. ఇఆర్ఓ, డీఎస్పీ రంగప్రవేశం చేసి ఇరువర్గాలకు సర్ది చెప్పి న్యాయం చేస్తామని చెప్పి ఆందోళనను విరమింపజేశారు. పోలింగ్ సమీపంలో గుంపులు గుంపులుగా లేకుండా పోలీసులు తరిమేశారు. సాయంత్రం 5 గంటలకు 67.23 శాతం పోలింగ్ జరిగింది. రాత్రి 8 గంటలు అయినా పోలింగ్ కొనసాగుతూ ఉండింది.